సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 12, జూలై 2024 పేజీలు : 4



## మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

- మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం..
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో..



మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఏపీఎం, సిఏ, మహిళా సమైక్య సంఘాల బాధ్యులతో మహిళా శక్తి పథక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు అన్నారు.

● ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)



## ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలి

- సుమారు 40 ఎకరాల్లో ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణం
- ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం

2లో



2లో..

## జోరుగా వరి నాట్లు

### కరుణించని వర్ణుడు చెరువుల్లో కనిపించని వర్షం నీరు

**ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలో దాదాపు 22 గ్రామాలలో జోరుగా వరినట్లు జరుగుతున్నాయి కానీ మూడు కార్తులు పోయిన సమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో అన్నదాత దిగులు పడుతున్నారు కేవలం పునాస మందమే వర్షాలు కురవడంతో ఆనందపడాలో చెరువులలో నీరు చేరక గావరపడడంతో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ముందస్తుగా రోహిణి కార్తిలోనే వర్షాలు పడడం కొంత రైతులను సంతృప్తి కలిగే విషయమే కానీ ఇప్పటివరకు పెద్ద వర్షాలు కురిసి ఏ చెరువులో కానీ నీరు చేరని పరిస్థితి చూసి అన్నదాత ఆగ మయ్యే పరిస్థితి కనబడుతుంది రోహిణి మృగశిల ఆరుద్ర పెద్దపుశాల ఇవే వర్షాకాలం బలమైన కార్తులు ఇప్పుడు వరకు సమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో రైతన్నలు ఇప్పుడిప్పుడే వరి నార్లు పోస్తున్నారు ప్రభుత్వం ప్రకటించిన సన్నబట్ల బోనస్కు సన్న వడ్ల నాట్లు జోరుగా సాగుతున్నాయి రైతుకు ముందు చూస్తే నుయ్యి వెనక చూస్తే గొయ్యి లెక్క తయారైందని చెరువుల్లో వర్షపు నీరు ఉంటేనే బావులలో నీరు చేరి సమృద్ధిగా పంటలు వండుతాయని వర్షాలు పడకుంటే కాలేశ్వరం నీళ్లు లేక శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీరు వస్తాయి అనుకుంటే మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ కావడంతో నీళ్లు వచ్చే పరిస్థితి కనబడతలేవు అదేవిధంగా ప్రతి ప్రాజెక్టులలో డెడ్ స్టోరేజీలు నీళ్లు ఉండడం చూసి ప్రభుత్వానికి కూడా కొంచెం కత్తి మీద సాము లాంటిది అని అర్థమవుతుంది చెరువుల నిండితనే రైతుకు ఆనందం కలుగుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


వర్షాలు కురవక ఖాళీగా కనపడుతున్న బీన్ చెరువు






## బిల్డింగ్ పైనుంచి కిందపడిన గురుకుల విద్యార్థిని

- విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డ ప్రిన్సిపాల్
- హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు
- విద్యార్థిని పరిస్థితి విషమం
- ఈ ఘటనపై ప్రిన్సిపాల్ ని వివరణ కోరగా నిర్లక్ష్యపు సమాధానం

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలోని ఓ విద్యార్థిని బిల్డింగ్ పైనుంచి ప్రమాదవశాత్తు పడిపోయింది. విషయం బయటకు రాకుండా జాగ్రత్తబడ్డ ప్రిన్సిపాల్ తీవ్ర గాయాల పాలైన విద్యార్థినిని హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. కురవి మండలం సుదనపల్లి గ్రామానికి చెందిన బాలిక కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో

మిగతా2 లో..

# మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలి







(మొదటి పేజీ తరువాయి)

సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని ఆయన అన్నారు. జిల్లా, మండల మహిళా సమాఖ్యలు వారు స్వంతంగా నిర్వహించగలిగే యూనిట్లు ఎంచుకోవాలన్నారు. ఆయా యూనిట్ల నిర్వహణపై అనుభవం ఉంటే లాభసాటి అవుతుందన్నారు. మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అయిపోయినందున, ఖాళీగా ఉండగా, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ఆర్డర్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్, నాటుకోళ్ల పెంపకం, పాడి గేదెలు, టెంట్ హౌజ్ తదితర యూనిట్లపై చర్చ చేశారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ, ఏపీఎం, మండల సమైక్య లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని మండల మహిళా శక్తి ప్లానింగ్ సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సింగరేణి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, పెనుబల్లి మండల సమైక్య కోశాధికారి రాధిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలి

**ఖమ్మం/ తల్లాడ జూలై 11 (అక్షరంన్యూస్):**

ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లి, రఘునాధపాలెం మండలం రఘునాధపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వైరాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి..

**- వివరాలు తెలిస్తే సమాచారం అందించాలని ఎస్సై పిలుపు..**

**ఖమ్మం/ వైరా జూలై 11 (అక్షరంన్యూస్):** రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి వైరా బస్టాండ్ ఆవరణంలో చందు మొబైల్ షాప్ ఎదురుగా పడిపోగా వైరా బస్ స్టేషన్ కంట్రోలర్ తేజావత్ నాగేశ్వరావు గారు 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తుండగా మార్గమధ్యలో అట్టి వ్యక్తి చనిపోయాడు. వైరా బస్ స్టేషన్ కంట్రోలర్ తేజావత్ నాగేశ్వరావు ఫిర్యాదు మేరకు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వరకు ఉండును, నలుపు రంగు కలిగి, బ్లూ నిక్కర్ ధరించి హిందీ భాష మాట్లాడేవాడని తెలిసినది. పై ఫోటోలోని వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే వైరా పోలీస్ స్టేషన్ నందు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# బిల్డింగ్ పైనుంచి కిందపడిన గురుకుల విద్యార్థిని

(మొదటి పేజీ తరువాయి)



తొమ్మిదవ తరగతి చదువుతుంది. గత వారం రోజుల క్రితం సెలవుల కింద విద్యార్థిని తమ స్వగృహానికి వెళ్ళింది. మళ్లీ తిరిగి బుధవారం నాడు సాయంత్రం హాస్టల్లో చేరింది. అదే రోజు సాయంత్రం సుమారు నాలుగున్నర గంటల ప్రాంతంలో విద్యార్థిని గిరిజన బాలికల గురుకులంలోని ఒకటవ అంతస్తు పై నుండి కింద పడిపోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ కు హుటాహుటిన తరలించారు. విద్యార్థినికి రెండు చేతులతో పాటు ముఖంలోని ఎముకలు విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు.అసలు ఆ విద్యార్థిని ప్రమాదవశాత్తు కింద పడిందా లేక..? భవనం పైనుంచి దూకిందా..? ఆ టైంలో ఉపాధ్యాయులు ఏం చేస్తున్నట్లు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గతంలో కూడా విద్యార్థినీలకు పెట్టేటువంటి మెస్ లో నిర్లక్ష్యం వహించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఉన్నటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ ఘటనతో ప్రిన్సిపాల్ పై వసతి గృహం నిర్వాహకులపై తీవ్ర విమర్శలు వెలివెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యం పట్ల,విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా ఉన్నటువంటి అధ్యాపకులను ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు. అదేవిధంగా ఒక విద్యార్థినికి అపాయం సంభవిస్తే ఎవరికీ తెలియకుండా ఆసుపత్రికి తరలించడంపై విద్యార్థినీల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ పై మండిపడుతున్నారు. ఇదేంటని వివరణ కోరగా ప్రిన్సిపాల్ కూడా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం విద్యార్థులకు భద్రత ఏమాత్రం ఉందని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు...

## స్పందించిన చైర్మన్ బొట్టు రమేష్...

గిరిజన బాలికల గురుకుల కళాశాలలోని విద్యార్థినికి ప్రమాదం జరగడం బాధాకరం. ప్రమాదం జరిగిన విద్యార్థినికి సంబంధించిన వైద్య ఖర్చులు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇంతటి ప్రమాదం జరిగితే విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డ ప్రిన్సిపల్ వ్యవహార శైలిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థినిల భద్రత పట్ల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆయన కోరారు.

## పెంపుడు జంతువుల స్మశాన వాటిక పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి








శేరిలింగంపల్లి జూలై 11 అక్షరం న్యూస్ ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం లో జి.హెచ్.ఎం.సి నందకిశోర్ అనే జంతు ప్రేమికుడి తో కలిసి ఏర్పాటు చేస్తున్న పెంపుడు జంతువుల స్మశాన వాటిక పనులను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి లతో కలిసి గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెంపుడు జంతువుల కోసం స్మశాన వాటికను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన నందకిశోర్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. మూగ జీవులు కూడా మనుషుల లాగే విశ్వాసంగా ఉంటాయని, అవి మృతి చెందితే ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా వాటిని కూడా దహనం చేయడం కోస%శ%, పర్యావరణ కాలుష్యం దెబ్బతినకుండా ఆధునిక హంగులతో దీన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జంతు ప్రేమికులకు ఇదో చక్కటి అవకాశంగా మారనుందని తెలిపారు. కేవలం పెంపుడు జంతువులే కాకుండా అప్పుడప్పుడు వీధి జంతువులను కూడా ఇక్కడ దహనం సంస్కారాలు నిర్వహిస్తామని నిర్వాహకులు నందకిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో గ్రాఫర్లపై పోలీసుల దాడికి ఖండన...

- ఖమ్మం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపిన జర్నలిస్టులు..
- జర్నలిస్టులపై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్..
- పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు వినతి పత్రం అందించిన జర్నలిస్టులు...

ఖమ్మం/తల్లాడ జూలై 11 (అక్షరంన్యూస్): హైద్రాబాద్ ఓయూలో జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టులపై పోలీసుల దాడిని నిరసిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. ఈక్రమంలో జిల్లా కేంద్రం జెడ్పీహాల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేసారు. సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. జర్నలిస్టులపై పోలీసుల దాడులు నాశించాలని నినాదాలు చేసారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని ఆయా సంఘాల నాయకులు తప్పుపట్టారు. జీ తెలుగు న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసిన సిఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ప్రజా పాలన అని ఓ పక్క పాలకులు చెబుతుంటెడ పోలీసుల వైఖరి అందుకు విరుద్దంగా ఉందని ఇలాంటి చర్యల పట్ల పాలకులు కూడా స్పందించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు వినతి పత్రం అందించారు. దాడి ఘటనపై సిపి జర్నలిస్టులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు.. రాష్ట్ర నాయకులు వెంకట్రావ్, ఖదీర్, జిల్లా కమిటీ సభ్యులు సాగర్, నాగేందర్ రెడ్డి, మురళి, మహేందర్, శ్రీధర్, రవికిరణ్, మొయినుద్దీన్, కే.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, నాయకులు భాస్కర్, ఉపేందర్, శ్రీధర్ శర్మ, %వీ%. ఉపేందర్, రమేష్, జగదీష్, జానీ, శ్రీను, వీడియో గ్రాఫర్లు గణేష్, వినయ్, శరత్, హరి, శంకర్, నరేష్, సుధాకర్, శ్రీను, సతీష్, ఉపేందర్, కోండల్, ఫోటో గ్రాఫర్ మహేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి




**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం /తల్లాడ జూలై 11 (అక్షరంన్యూస్) : అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ, మండల సమాఖ్య లతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిం చారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయి తరగతులు నడుస్తున్నట్లు, అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని మంజూరు పనులు పూర్తిచేయాలన్నారు. పంచాయతీ రాజ్ విభాగానికి 423 పాఠశాలలు కేటాయించగా, 248 పనులు పూర్తికాగా, 175 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగంచే 51 పాఠశాలల పనులు చేపట్టగా, 30 చోట్ల పనులు పూర్తికాగా, 21 చోట్ల వివిధ దశల్లో ఉన్నాయన్నారు. విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 177 పాఠశాలల పనులు చేపట్టగా 104 చోట్ల పూర్తయినట్లు, 73 చోట్ల పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే 260 పాఠశాలల పనులకు గాను 112 చోట్ల పూర్తయినట్లు, 148 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం చే 44 పాఠశాలల అభివృద్ధి పనులకు గాను 14 చోట్ల పనులు పూర్తికాగా, 30 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఓ లు, ఎంఇఓ లు మండల పరిధిలోని అధికారులతో సమీక్ష చేసి, మండలాల వారిగా పనుల పూర్తికి కార్యాచరణ సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతి పాఠశాల సందర్శన చేయాలని, పనుల పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. విద్య, వైద్యం ఎంతో ప్రాముఖ్యత గల అంశాలని, విద్య పరంగా వసతుల కల్పనకు అధికారులుగా ఇది మంచి అవకాశమని తెలిపారు. మంచి పాఠశాలలు, మంచి వసతులు ఉంటే పిల్లల జీవితాలు మెరుగుపర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. వచ్చే నెల రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల ఇఇ లు, డిఇ లు, ఏఇ లు, పెనుబల్లి మండల సమైక్య అధ్యక్షురాలు, జిల్లా సమైక్య కోశాధికారి రాధిక, జిల్లాలోని మండల సమైక్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ ఆధారంగానే మెడికల్ కళాశాలలో పోస్టులు భర్తీ

**- పైరవికారుల ఉచ్చులో పడి నిరుద్యోగులు మోసపోవద్దు జిల్లా ఉపాధి కల్పనాధికారిని : వేల్పుల విజేత**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జూలై.11/అక్షరం న్యూస్: మెరిట్ ఆధారంగానే పోస్టులు భర్తీ జరుగుతుందని,జిల్లా ఉపాధి కల్పనాధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలో 155 పోస్టుల భర్తీ కొరకై జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి మీ అందరికీ తెలిసిందే. దాని కొరకై 5,000 మంది కి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని. మెరిట్ ఆధారంగా పోస్టులు భర్తీ చేయడానికి సమాయత్తమవుతున్న సందర్భంలో సంబంధిత ఏజెన్సీ వారు పోస్టుల భర్తీ కి సంబంధించిన నోటిఫికేషన్ ను జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి చేయరాదని, తమ ఏజెన్సీ ద్వారానే పోస్టుల భర్తీ జరగాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వేసిన నోటిఫికేషన్ ను సవాలు చేస్తూ హైకోర్టు కు వెళ్లడం జరిగినదని . ఈ పోస్టులన్నీ అభ్యర్థుల అర్హత ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయడం జరుగుతుందని, ఇది అందరూ గమనించగలరని ,అయితే ఈ పోస్టుల భర్తీ ఆలస్యం అవుతున్న దశ లో కొందరు నిరుద్యోగులను ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, కావున నిరుద్యోగులు ఎవ్వరూ దళారుల మాటలు విని మోసపోవద్దని .కావున డబ్బులు ఇస్తే ఉద్యోగం వస్తుందనే అపోహతో నిరుద్యోగులు మోసపోవద్దని, అలా దళారులకు కానీ ,ఇతర వ్యక్తులకు గానీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని జిల్లా ఉపాధి కల్పనా అధికారిని శ్రీమతి వేల్పుల విజేత ఒక ప్రకటనలో కోరారు.. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# రైతులకు అందుబాటులో డ్రోన్ సేవలు

**- ముత్తారంలో వరి పంటకు పిచికారి**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 11(అక్షరం న్యూస్): దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇఫ్కో కిసాన్ "డ్రోన్" సేవలను అందిస్తున్నది. రైతులకు వ్యవసాయంలో కూలీల కొరత అధికంగా ఉండటం, సాంప్రదాయ పద్ధతులలో వ్యవసాయం చేయడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుంది. వ్యవసాయంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం సహాయంతో పంట ఉత్పత్తిని పెంచేందుకు కిసాన్ డ్రోన్ ప్రయోజనాలను సాధారణ చార్జీలతో రైతులకు ముల్కనూర్ సొసైటీ కల్పిస్తున్నది. ఇందులో భాగంగా మొదటిసారిగా మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాశిరెడ్డి ఆదిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరి పొలంలో ద్రవ వ్యవసాయ రసాయనాలను పిచికారి చేశారు. స్ప్రేయర్ తో పోలిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు స్వల్ప వ్యవధిలో పిచికారి చేయవచ్చు. డ్రోన్ సహాయంతో చాలా నీరు ఆదా అవుతుంది. ఈ సందర్భంగా రైతు కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, కేవలం 15-20 ని.లలో రెండు ఎకరాలకు పిచికారి చేసినట్లు తెలిపారు. రైతులకు "డ్రోన్" సేవలను అందుబాటులో తీసుకొచ్చిన ములుకనూరు సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ ఆపరేటర్ శశి, మాడుగుల బాబు మాట్లాడుతూ, ఇది రైతులకు చక్కటి అవకాశం అని, రైతులకు ఆర్థిక చేయూత కల్పిస్తుందన్నారు.

# ఘనంగా కేంద్రమంత్రి పుట్టినరోజు వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 11(అక్షరం న్యూస్): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన బండి సంజయ్ తమకు ఆదర్శమని అన్నారు. లక్ష సాధనలో ఎన్ని అవాంతరాలు ఎదురైన ప్రజల పక్షాన పోరాడే నాయకుడు బండి సంజయ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గందు సారయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఊసకోయిల కిషన్, ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ శ్రీనివాస్, అంబీర్ కవిత, దొంగల వేణు, అయిత సాయి, బైరి సదానందం, బిక్షపతి, రాజేందర్, నవీన్, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో కుటుంబ నియంత్రణకై అవగాహన కల్పించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ**

**- కుటుంబ నియంత్రణ పాటించడం చాలా ముఖ్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ :ఎల్.భాస్కర్**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూలై.11/ అక్షరం న్యూస్: కుటుంబ నియంత్రణ పాటించడం చాలా ముఖ్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ పేర్కొన్నారు. నానాటికి పెరుగుతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, జనాభా పెరుగుదల పరిణామాలు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏడాది జూలై 11వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవాన్ని" నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అవగాహన కల్పించుటకొరకు పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎల్ .భాస్కర్ మాట్లాడుతూ ప్రజల్లో కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతుల గురించి అవగాహన కల్పిస్తూ, చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, జనాభా పెరుగుట వలన చాలా సమస్యలు వస్తాయని, మోర్ పాపులేషన్ మోర్ పొల్యూషన్ అని, కుటుంబ నియంత్రణ పాటించడం చాలా ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ .బాలాజీ నాయక్ ,డాక్టర్ చైతన్య ,డాక్టర్ స్పందన, డాక్టర్ మధువరన్, డాక్టర్ రాకేష్ మరియు డిప్యూటీ డెమో ఎండి ఫైజ్ మొహిద్దిన్ , డిపిహెచ్ఎన్. ఓ.అన్నా మేరీ ,ఇనాక్ , ఎస్.ఓ,మరియు హెల్త్ ఎడ్యుకేటర్స్ టీ విజయ్ కుమార్, పి. బేబీ, ఆశాలు మరియు ఎం.పీహెచ్.ఏ ఎఫ్ మరియు కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- 2 లక్షల ఉద్యోగాలు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**

**- ఎమ్మెల్యే విజయరమణ రావు.**



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూలై 11, అక్షరం న్యూస్: సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మాణం చేపట్టిన పాఠశాల నాలుగు గదుల తో పాటు పాత భవన మరమ్మత్తులను శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గురువారం రోజు ప్రారంభించారు. 42 లక్షల రూపాయల నిధులతో ఈ నిర్మాణం జరుగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ పాఠశాలల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి 200 రోజులు అవుతుందని, వంద రోజులు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఆ తర్వాత 100 రోజుల పాలనలో 35 వేల ఉద్యోగ నియామక పత్రాలు 11 వేల డి.ఎస్.సి ఉద్యోగాల నియామకాలను జారీ చేశారని, కొనియాడారు.గత పాలకులు 10 సంవత్సరాలు ఎలాంటి నియామకాలు, చేపట్టకుండా, విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని, విమర్శించారు..రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలను దశలవారీగా నియామకం చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని అన్నారు.రాబోయే రోజుల్లో పెద్దపల్లినీ అభివృద్ధి పరుస్తూ,బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి సుల్తానాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్య గౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, ముత్యాల రవీందర్, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, సిద్ద తిరుపతి, కుమార్ కిషోర్, గాదాసు రవీందర్, దున్నపోతుల రాజయ్య, మహ్మద్ రఫీక్, లతోపాటు నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనగామ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జూలై 11 : జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా,జనగాం నియోజకవర్గ కేంద్రంలోనిఎ మ్మెల్యే క్యాంపు కార్యాల యంలో రఘునాథపల్లి మం డల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, ఆధ్వర్యంలో గురువారం రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రభాకర్, జిల్లా యువజన నాయకులు గూడ కిరణ్ కుమార్, జనగామ జిల్లా మాజీ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ శివరాత్రి రాజు, బానాజీ పేట మాజీ సర్పంచి గైని శ్రీనివాస్, మండల యువజన నాయకులు రంగు రాంబాబు, జోగు శ్రీకాంత్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులను పంపిణీ చేసిన వైస్ చైర్మెన్ కౌన్సిలర్లు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూలై 11/ అక్షరం న్యూస్ : పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ విజయ్ బాబు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో మున్సిపల్ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు, కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, ఏ.దుర్గేష్‌యాదవ్ ఆదిత్య రెడ్డిలు అన్నారు. గురువారం కోకాపేట్ లో పరిశుద్ధ కార్మికులు వాటర్ లైన్ మన్ ఎలక్ట్రికల్ డ్రైవర్లకు బట్టలు, సబ్బులు, కొబ్బరి నూనె, ఇతర సామాగ్రిని సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మున్సిపాలిటీని శుభ్రపరుస్తున్న సిబ్బంది సేవలు మరువలేనివని వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంల స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ

**- కొంతమంది కౌన్సిలర్లు చేర్మెన్ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ లో చేరనున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- రాజేంద్రనగర్ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్న?**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూలై 11/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో కారు పార్టీ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో అంతా ఎప్పుడెప్పుడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే చేరుతారని ఎదురు చూస్తున్నారు. గతంలోనే అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గతంలోనే కలిసి వచ్చిన ప్రకాష్‌గౌడ్ అప్పుడు తూచ్ అన్నారు. దీంతో ఎమ్మెల్యే కారు పార్టీలోనే ఉంటారని అంతా భావించారు. ఇటీవల మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేల సమావేశంలోనూ ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు. దీంతో ప్రకాష్‌గౌడ్ కారు పార్టీని వీడరేమో అని అంతా అనుకున్నారు. కానీ ఈ వాదనాలకు తెరదించుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కారు దిగి హస్తం గూటికి చేరుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అంతా రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది. నియోజకవర్గం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పైకి చెబుతున్నప్పటికీ ఈ నిర్ణయం రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే జరిగిందని అంతా అనుకుంటున్నారు.